


# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 28 | నవంబర్ | 2023 | పేజీలు:10


# దొరల తెలంగాణ కావాలా..? ప్రజల తెలంగాణ కావాలా...?

- కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజల తెలంగాణ వస్తుంది...
- అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుంది...
- బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటే వారి మాటలు నమ్మి మోసపోకండి...
- కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నిరుపేదల రాజ్యం వస్తుంది...
- భువనగిరిలో జరిగిన కార్నర్ మీటింగ్లో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ



**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ దొరల పాలన వస్తదని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే ప్రజల తెలంగాణ వస్తదని మరి దొరల పరిపాలన కావాలా... ప్రజల తెలంగాణ పాలన కావాలో మీరే తేల్చాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సోమవారం భువనగిరి లో అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియాంక గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అందరి జీవితాల్లో వెలుగులు నిప్పుతామని ఆమె అన్నారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ వస్తే వాళ్లే ధనవంతులవ ౖతారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అక్కా చెల్లెలు, అన్నదమ్ములు ప్రజల కోసం ఆలోచించి వారి హక్కుల కోసం పాటుపడతామని ఆమె వివరించారు. 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని కెసిఆర్ కు అప్పజెప్పితే ఆయన చేసింది ఏమీ లేదని ఆమె ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అన్నదమ్ముల్లాగా పనిచేస్తారని, కానీ ప్రజల కోసం ఏ రోజు కూడా

# రైతులకు కన్నీరు తప్ప బోరు నీరు రాలే

- దామోదర్‌రెడ్డి పాలనలో పేట ప్రజలకు మూసీ మురికి నీరు
- ఇండ్ల నిర్మాణంలో తెలంగాణాను నెంబర్‌వన్ చేయడమే కేసిఆర్ పట్టుదల
- పిక్కు తినటానికి ముసలి పులి మాటున నక్కలు తోడేళ్లు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి





**సూర్యాపేట నవంబర్ 27 మనం ప్రతినిధిః** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు కన్నీరు తప్ప బోరు నీరు రాలేదని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలోని చివ్వెంల, ఆత్మకూర్‌ఎస్ మండలాల్లోని రాంకోటి, జగన్, ఏపూర్ తండాలు, ఏనుబాముల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ లను ఉద్దేశించి మాట్లాడుతూ.... నలుగురికి అన్నం పెట్టే అన్నదాత కాంగ్రెస్ హయంలో అల్లాడాడని, దామోదర్‌రెడ్డి ఒక పక్క రోడ్డు వేస్తే, నా పాలనలో వందకు పైగా రహదారుల నిర్మాణం చేపట్టామని అన్నారు. మాట తప్పిన

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- చెక్ పోస్టుల్లో గట్టి నిఘా పెంచాం
- బృందాలు నిరంతరం తనిఖీలు
- పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 92.5శాతం
- కలెక్టర్, జిల్ల ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్
- ఎక్సైజ్‌శాఖ ద్వారా కోట్లు 27లక్షల 10వేల 596 అక్రమ మద్యం సీజ్



**సూర్యాపేట, నవంబర్27(మనం న్యూస్)ః** జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ ఏ. వెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో జిల్లా అంతటా జిల్లా పటిష్ఠ చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో 183 కేసుల్లో పట్టుబడిన నగదు, బంగారం, వెండి అలాగే ఇతరవస్తువుల విలువ 48466316 ఉండగా173 కేసులకు సంబంధించి రూ.46515301 గలవి అప్పిల్లకు రాగా వాటిలో 170 కేసులకు గాను రూ. 34365310 విడుదల చేయనైనదని అలాగే 3కేసులు నమోదు చేస్తామని అలాగే దినపత్రికలలో వచ్చే పెయిడ్ ఐటమ్స్, ప్రకటనల పైసత్వర చర్యలు తీసుకుంటున్నని అలాగే అనుమతులు కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో ముందస్తుగా ఏర్పాటు చేసిన బృందాలు ఇంటింటికి వెళ్లి 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 92.5 శాతం జరిగిందని అలాగే ఇప్పటి వరకు ఓటర్ స్లిప్స్ పంపిణీ 98శాతం జరిగిందని మిగిలిన 2శాతంలో మరణాలు, మార్పులు, గైరాజరులు ఉన్నాయని తెలిపారు. తేది 28.11.2023 సాయంత్రం 5.00గంటల వరకు జిల్లాలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని ఆదిశగా అన్ని పార్టీలు ప్రచారం ముగించుకోవాలని అన్నారు. ఆనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ఠ భద్రత కల్పిస్తున్నామని అలాగే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో లోపల భాగంలో 640 వెబ్ క్యాస్టింగ్ అలాగే బయట భాగంలో 220 చోట వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాలకు 3500 పోలీస్ బలగాలు వచ్చాయని జిల్లాపై నిరంతరం గట్టి నిఘా పెంచాలని అలాగే ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పోలీస్ బలగాలను ఏర్పాటు చేయడం జరిగిందని 4500 మందిని బైండవర్ చేశామని 460 మందికి వారెంట్లు ఇచ్చామని 100 వేపల్స్

## పోలింగ్ ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించాలి



**భువనగిరి, నవంబర్ 27 (మనం న్యూస్):** పోలింగ్ సంబంధించిన ప్రతి ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత కే.జెండగే తెలిపారు. సోమవారం నాడు ఆయన నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో సమావేశమై పోలిగ్ ముందు రోజు, పోలింగ్ రోజు

## మంత్రి జగదీష్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ అవినీతిని బయటపెడతా
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి -3లో

# బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ధన బలాన్నే నమ్ముకుండ్రు..!

- ప్రజల మనిషి రంగన్నను అసెంబ్లీకి పంపించాలి..!
- మోదీని గద్దె దించాలి..!
- సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం



**మిర్యాలగూడ నవంబర్ 27 (మనం న్యూస్):** సమస్యలను పరిష్కరించకుండా అమలు కాని హామీలను ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి మిర్యాలగూడ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో నిలిచి న అభ్యర్థులు ధన బలాన్నే నమ్ముకుండ్రని, ప్రజా సంక్షేమం పట్టని ఆ పార్టీ అభ్యర్థులను ఓడించాలని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం పిలుపునిచ్చారు. సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలు పు కోరుతూ సోమవారం జిల్లా వేములపల్లి నుంచి వాడపల్లి వరకు బైక్ ర్యాలీ అదే విధంగా హనుమాన్ పేట ఫ్లై ఓవర్ నుంచి రాజీవ్ చౌక్ వరకు భారీ రోడ్డు షో నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు లేని చట్టసభలు మొక్కుబడిగా సాగుతున్నా యన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే వారేలేరన్నారు.సీపీఎం అభ్యర్థి ప్రజల మనిషి రంగారెడ్డిని అసెంబ్లీకి పంపించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మోదీని గద్దె దించాలన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకులు తీగల సాగర్, శ్రీ రామ్ నాయక్, రమ, ఎంవి రమణ, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, మల్లు గౌతం రెడ్డి, పాండు, నూకల జగదీష్ చంద్ర, పరశు రాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, తిరుపతి, రామ్మూర్తి, ఆయూబ్, ఎండి అంజద్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

డిపాజిట్ చేస్తామని అన్నారు. ఈసమావేశంలో డి.పి.ఆర్ఓ రమేష్‌కువమార్, డీఈఈ మల్లేష్ం, సీపీవో వెంకటేశ్వర్లు, డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాల్సిన విధులను పిపిటీ ద్వారా వివరించారు. పోలింగ్ ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్ల పాత్ర కీలకమని తెలియచేస్తూ రేపు 28 వ తేదీన పోలింగ్ సిబ్బందికి మూడవ విడుత ర్యాండమైజేషన్ చేపట్టి ఏ టీమ్ ఎక్కడ అనేది మెసేజ్ పంపడం జరుగుతుందని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారుల సమన్వయంతో చెక్ లిస్టు ప్రకారం ఇవిఎం యంత్రాలను, మెటీరియల్ తీసుకోవాలని, రిజర్వు ఇవిఎం యంత్రాలను తీసుకోవాలని, ఇవియం యంత్రాలను తీసుకునేటప్పుడు వాటి నెంబర్లను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని తెలిపారు. లంచ్ చేసిన తరువాత మీయొక్క పోలింగ్ టీములతో అన్ని రకాల మెటీరియలతో, రూట్ మొబైల్ పోలీసు ఎస్కార్టులతో వెళ్లేలా చూడాలని, దూరం వున్న పోలింగ్ కేంద్రాలకు ముందు వెళ్లాలని, రిజర్వు సిబ్బంది కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సెటప్ ఏర్పాటు చేసుకునేలా చూడాలని, ఉదయమే మాక్ పోలింగ్ చేసిన అనంతరం 7 గంటలకు అసలైన పోలింగ్ ప్రారంభమైనట్లు నివేదికలు పంపాలని, ఉదయం 9 గంటల నుండి ప్రతి రెండు గంటలకు పోల్ అయిన ఓట్ల వివరాలను పంపాలని తెలిపారు. నివేదికల సేకరణలో ప్రిసైడింగ్ అధికారుల నుండి సరైన మొబైల్ ఫోన్ నెంబర్లను పొందాలని సూచించారు. పోలింగ్ అనంతరం ప్రిసైడింగ్ అధికారి ఇచ్చే రిపోర్టు డైరీ అన్ని చెక్ చేసుకున్న తర్వాతనే పోలింగ్ కేంద్రం నుండి బయటకు రావాలని తెలిపారు. ఫామ్ 17 ఏ, 17 సి ఫారాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో వంద మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారాలు జరుగకుండా చూడాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేందంలో బూత్ లెవల్ అధికారితో ఫెసిలిటేషన్ సెంటరు ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడే మెడికల్ క్యాంప్ ఏర్పాటు అవుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం ముందు పోలింగ్ కేంద్రం వివరాలు, చేయవలిసిన చేయకూడని పనుల వివరాలు, ఓటరు గైడ్, పోటీలో వున్న అభ్యర్థుల వివరాలను తెలియచేసే పోస్టర్స్ ప్రదర్శించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఒక అభ్యర్థికి ఒక ఏజెంటును మాత్రమే అనుమతించాలని తెలియచేస్తూ పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా అన్ని చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రముంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు పాల్గొన్నారు.

# దొరల తెలంగాణ కావాలా..? ప్రజల తెలంగాణ కావాలా...?

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచించరని ఆమె ధ్వజమెత్తారు. అంతేగాక వాళ్ళ చిన్న తమ్ముడైన ఎంఐఎం పార్టీ వీళ్ళిద్దరికీ మద్దతిస్తుంటాడని ప్రియాంక గాంధీ విమర్శ శాస్త్రాలు సంధించారు. అలాగే రాహుల్ గాంధీ పైన అప్పుడప్పుడు ఓవైసీ తిక్క తిక్క మాటలు మాట్లాడుతుంటాడని, రాహుల్ గాంధీ దేశ ప్రజల సమైక్యత కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 3,500 కిలోమీటర్లు పాదయాత్ర చేశాడని అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి ఓవైసీది కాదని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆదివాసీల హక్కులను పూర్తిగా కాలరాసి వారికున్నటువంటి హక్కులను గుంజుకుంటారని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజస్థాన్ లో ఉద్యోగాలు ఎలా ఇచ్చామో ఇక్కడ కూడా అలానే ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. అంతేగాక నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు సహాయం చేస్తామని, అదేవిధంగా అక్కచెల్లెళ్లకు ప్రతి నెల మొదటి తారీకున 2500, ఆడబిడ్డల వివాహానికి ఒక లక్ష రూపాయలు తులం బంగారాన్ని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఒక్క రైతుకు 500 బోనస్, రైతు భరోసా కింద రూ. 500 కె గ్యాస్ సిలిండర్, అలాగే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు ఇంటి కరెంటు వాడకానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తామని ఆమె వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆమన్నారు. ఇంకా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఆమె అన్నారు. చతిస్గడ్ రాజస్థాన్లో ఇచ్చిన హామీలు అమలు చేశామని ఇక్కడ కూడా ఇచ్చిన మాట ప్రకారంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రియాంక గాంధీ తేల్చి చెప్పారు. దళిత బిడ్డల కోసం 3 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి అందుకు 750 కోట్లు నిధులు విడుదల చేసి దళిత బిడ్డలను కాపాడుకుంటామని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా రాజస్థాన్ చతిస్గడ్ లో ఆరోగ్య పథకం కింద పది లక్షలు వైద్యానికి అందించడం జరుగుతుందని, తెలంగాణలో కూడా అదే పద్ధతిలో అమలు చేస్తామని ఆమె అన్నారు. ఇంకా యువకులకు విద్యా భరోసా కోసం ఐదు లక్షల కార్డు ఇస్తామని ఆమె అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమ కారులకు 25 వేల పెన్షన్ ఇస్తామని ఆమె అన్నారు. ప్రభుత్వం లాక్కున్న ఆదివాసీల భూములను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి ఇస్తామని ఆమె అన్నారు. అలాగే రాష్ట్రం కోసం తెలంగాణ బిడ్డలు ఎన్నో త్యాగాలు చేశారని, మీ త్యాగాలను తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించే సోనియా గాంధీ రాష్ట్ర ఏర్పాటును చేయడం జరిగిందని, సాధించుకున్న



రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగాలు లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది యువకులు, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పరీక్షలు రాస్తే ఆ పత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వం లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఎంతోమంది చదువుకొని నిరుద్యోగులుగా ఉపాధి లేక ఉన్నారని మీరు చేసిన పోరాటం ఇందుకేనా అని ఆమె అన్నారు. ఇంకా చెప్పాలంటే పైనుండి కిందిదాకా మొత్తం అవినీతి మయమేనని ఆమె బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాలేశ్వరం త్రిబుల్ ఆర్ విషయంలో ఎంత అవినీతి జరిగిందో మీకు తెలుసని త్రిబుల్ ఆర్ తో బిఆర్ పార్టీలో ఉన్న నాయకులు ధనవంతుల య్యారని, మీరు మాత్రం పేదలుగానే మారారని ఆమె అన్నారు. బిఆర్ఎస్ బిజెపి ఎప్పుడు కూడా అధికారంలో ఉండాలన్న దృక్పథం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆమె విమర్శించారు. తెలంగాణలో ప్రభుత్వం తేవడానికి మీరు అమ్మకానికి లేరని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు అమ్ముడు పోకుండా ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు పరిపాలన చేయమంటే ఫామ్‌హౌస్‌లో పడుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె తీవ్ర విమర్శలు చేశారు. ఈసారి కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటే మీరే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆమె సూచించారు. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు రావని, ధరణి పోర్టల్లో ఇండ్లు వాకిళ్లు మొత్తం లాగేసుకుంటారని ఆమె అన్నారు. ప్రజా సమస్యలు వినడానికి సమయం లేని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆమె కోరారు. అదేవిధంగా స్థానిక సమస్యలపై ఇక్కడున్న ఎమ్మెల్యే కూడా స్పందించడని ఆమె ఆరోపించారు. త్రిబుల్ ఆర్ విషయంలో అనిల్ కుమార్ రెడ్డి మీలో ఉండి పోరాటం చేస్తూ మీకు మద్దతుగా ఉంటున్నాడు కదా అని ఆమె అన్నారు. ఇంకా నోట్ల రద్దు సమయంలో జీఎస్టీ తో మీరు ఇబ్బందులు పడుతున్నా అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని



ప్రియాంక గాంధీ కార్నర్ మీటింగ్ కు వచ్చిన ప్రజలను కోరారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, భువనగిరి ఖిల్లా పై ఎగిరేది కాంగ్రెస్ జెండాయే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒక్క అవకాశం తనకు ఇస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి 10 సంవత్సరాలు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ఆయన సొంత ప్రయోజనాలకు సమయం కేటాయిస్తున్నాడు తప్ప ప్రజల కోసం ఏమాత్రం కేటాయించడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే, ఆలేరు మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నరసింహులు, అండెం సంజీవరెడ్డి, తంగేళ్లపల్లి రవికుమార్, ప్రమోద్ కుమార్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుంభం శ్రీ రామ్ రెడ్డి, కుమార్తె కుంభం కీర్తి రెడ్డి నాయకులు, పాల్గొన్నారు.

**కార్నర్ మీటింగ్ కు భారీగా తరలివచ్చినం జనం...**

భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం సోమవారం భువనగిరిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ కు ప్రియాంక గాంధీ హాజరు కావడంతో ఈ సమావేశానికి నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు బోనగిరి పట్టణం మండల ప్రజలతోపాటు బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, మండలాల నుండి వందలాది వాహనాలలో మహిళలు, పురుషులు, యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో భువనగిరి పట్టణం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. ముందస్తుగా పోలీసులు వాహనాలను పట్టణ కేంద్రంలోకి రాకుండా వలిగొండ నుండి వచ్చే వాహనాలను ఫ్లైఓవర్ వద్ద ఆపేశారు. అక్కడి నుండి ప్రజలు కాలినడకన సమావేశానికి హాజరయ్యారు. ప్రియాంక గాంధీ ప్రసంగిస్తున్న సమయంలో కార్యకర్తల నినాదాలతో భువనగిరి పట్టణం మారుమోగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు కన్నీరు తప్ప బోరు నీరు రాలే



(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర నాకు ఎప్పుడులేదని, ప్రజలకు కొరకు ప్రాణం పోయేంత వరకు పని చేస్తానని, పులులు, సింహాలతో ఒరిగేది ఏమిలేదని విమర్శించారు. మనుషులను పిక్కుతినటానికి ముసలి పులి మాటున కాచుకుర్చున్న నక్కలు, తోడేళ్లతో జాగ్రత్త అని, పేరుకే వైట్ హౌజ్, జరిగేవి మాత్రం చీకటి పనులని విమర్శించారు. హస్తం పార్టీ దొంగ నాటకాలు ఇప్పటికే ప్రజలు గుర్తించారని, ఆ పార్టీకి ఓటు వేస్తే నీళ్లు, నిధులు రావాని, మోస పూరిత వాగ్ధానాలతో పోచంపాడు పేరుతో వరుసగా ఆరు సార్లు ఓటు వేయించుకుని రైతులను నిండా ముంచిన చరిత్ర దామోదర్‌రెడ్డిదని అన్నారు. గ్రామాలలో బోర బావులు పట్టణ ప్రజలకు మురికి నీళ్లను తాగించిన దుర్మార్గుడు దామోదర్‌రెడ్డి అని దుయ్యబట్టాడు. రైతులే కూలీలతో కలిసి వలసలు పోయే పరిస్థితి ఉండేదని, ఆడపడుచులు నీళ్ల కోసం దర్నా చేస్తుంటే ఆ బిందేలు తన్నుకుంటు పోయిన పాపపు చరిత్ర ఆర్‌డిఆర్, ఆయన అనుచర గణందని అన్నారు. ముప్పై ఏళ్ల ఆయన రాజ్యంలో అత్త కొడళ్ల పంచాయితీలేని ఇల్లు లేదని అన్నారు. రాజకీయ కోట్లాటలు గ్రామాల్లో సర్వసాధారణమయ్యేవని, పదేళ్లకాలంలో ఆకృత్యాలు రూపు మాపిన నాది, బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని పేర్కోన్నారు.

**ఎన్నికల ప్రచారంలో మంత్రి సతీమణి**

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గెలుపును అకాంక్షిస్తు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని 3వ వార్డులో మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫేస్టోలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తు అభివృద్ధిని చూసి ఓట్లు వేయ్యాలని కోరారు. పేట పట్టణం నలువైపులా కాలి నడకన తిరుగుతున్న మంత్రి సతీమణి ప్రచారాన్ని చూసి పట్టణ ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**జగదీష్‌రెడ్డి మద్దతుగా ఐటి ఉద్యోగుల ర్యాలీ**

సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐటి హబ్‌ను తెచ్చిన మంత్రి జగదీష్‌రెడ్డికి మద్దతుగా సోమవారం జిల్లా కేంద్రంలో ఐటి ఉద్యోగులు మద్దతు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని తప్పకుండా అందుకుంటారని హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ కల్పన, ఐటి కొలువులు వేలమందికి విస్తరించాలంటే మళ్లి జగదీష్‌రెడ్డి గెలుపొందాలని పేర్కోన్నారు. రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే నెంబర్ వన్ జిల్లా కేంద్రంగా సూర్యాపేటను నిలుపుతారని పలువురు ఐటి ఉద్యోగులు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.

**రైతుబంధును నిలిపివేసిన కాంగ్రెస్‌ను ఖతం చేయాలి**

రైతుబంధు అమలు విషయంలో ఎన్నికల కమీషన్ ఆదేశాలు దురదృష్టకరమని ఆనాడు కుట్రపూరితంగా కాంగ్రెస్ ఆపితే నేడు ఎన్నికల కమీషన్ రూపంలో ఆటంకం కలగడం విచారకరమన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ఆపగలిగేది ఈ నాలుగు రోజులేనని, రైతులకు ఏలాంటి బెంగ అవసరంలేదని, తాత్కలిక ఆటంకాలతో కాంగ్రెస్ పైశాచిక ఆనందం పొందుతుందని అన్నారు. త్వరలోనే రైతుల ఖాతలో జమ చేస్తామని వెల్లడించారు.

**శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దంపతులు**

కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు గల శివాలయంలో మంత్రి గుంటకండ్ల సునీతజగదీష్‌రెడ్డి దంపతులు, కూమారుడు వేమన్‌రెడ్డితో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక దీపాలను గుడి ప్రాంగణంలో దంపతులు వెలిగించారు.

# మంత్రి జగదీష్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ అవినీతిని బయటపెడతా
- మహిళా జూనియర్ కాలేజీ, ప్రభుత్వ డీగ్రీ, బానుపూరి యునివర్సిటిని తీసుకువస్తా
- నాపై చెడు ప్రచారాన్ని చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఎస్సారెస్పీ కాలువతో పాటు గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత హస్తం పార్టీది
- విద్యుత్ శాఖ మంత్రిగా జగదీష్‌రెడ్డి 9 ఏండ్లలో ఒక్క సబ్‌స్టేషన్‌నైనా తెచ్చాడా
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



**సూర్యాపేట నవంబర్ 27 మనం ప్రతినిధిః** ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నా డని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....... తుంగతుర్తి నుండి 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఎంతో అభివృద్ధి చేశానని, అలాగే సూర్యాపేటలో 5 సంవత్సరాలు శాసన సభ్యుడిగా కొనసాగి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశానని గుర్తు చేశారు. తుంగతుర్తి శాసన సభ్యుడిగా కొనసాగుతు 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సారెస్పీ రెండో విడుత నీటికి శంకుస్థాపన చేసిన రూ.950 కోట్లను మంజురు చేయించానని, 2004 లో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జలయగ్నం ద్వారా సాగు త్రాగునీరు కింద కాలువల పూడికలు తీసి గోదావరి నీరు ఆ నాడే రైతులకు అందించామని గుర్తు చేశారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గంలో 2009లో విజయం సాధించి నియోజకవర్గంలో నాలుగువందల కేబి కరెంట్, 132 కేబి 14, 143 కేబి సబ్ స్టేషన్‌లను నిర్మించిన ఘనత నాదేనని అన్నారు. అలాగే రైతులకు వెయ్యి ట్రాన్స్‌పర్మార్లు మంజురు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. 250 కి.మీ. జాతీయ రహదారి, ఇందిరమ్మ ఫేజ్ 01, 02, 03 విడుతలలో 2500 ఇల్లులను నిర్మించి నిరుపేదలకు అందించామని పేర్కోన్నారు. కనీసం మంత్రి జగదీష్ రెడ్డి ఒక సబ్ స్టేషన్‌నైనా తొమ్మిది సంవత్సరాలలో తీసుకవచ్చాడా అని ప్రశ్నించాడు. నూతన వ్యవసా య మార్కెట్, ఎస్సీ, ఎస్టీ కమీటి హాల్లు, అవుట్‌డోర్ స్టేడియం, సిసి రోడ్ల నిర్మాణాలను, శాంతి భద్రతలను అదుపులో ఉంచామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెడతానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కర్నాటక కాంరెడ్డి, టిపిసిసి సభ్యురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మొద్దుః మంత్రి

**పెన్‌పహాడ్ నవంబర్ 27 మనం న్యూస్ః** కాంగ్రెస్ పార్టీతో 60 ఏండ్లు గోసపడింది ప్రజలు ఇంకా మరిచిపోలేదని, మళ్లి ఇప్పుడు మోస పూరిత మాటలతో జనాన్ని నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవా రం మండల పరిధిలోని దూపాడు, మాచారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రోజుకు కేవలం మూడు గంటలుమాత్రమే కరెంట్‌ను ఇస్తామని ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. 6 దశాబ్ధాల పాలనలో తెలంగాణాను అన్ని రంగాలలో నిర్లక్ష్యానికి గురి చేసిన దగకోరు పార్టీ హస్తం పార్టీఅని విమర్శించారు. సూర్యాపేటలో రౌడీ రాజ్యాన్ని తరిమికొట్టి నేడు శాంతి భద్రతలను నెలకోల్పి అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి



చూపించానని అన్నారు. తనను మూడవసారి ఆదరిస్తే మరింతగా అభివృద్ధి పరుస్తానని, కాళేశ్వర జలాలు, మండలానికి తీసుకువచ్చి వ్యవసాయాన్ని పండుగాల చేశానని గుర్తుచేశారు. ఆయనతో ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్పీటిసి అనిత, ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నాయకులు ఇంద్రసేనారావు, రఫి, గోపి, ఒంటెద్దు నర్సింహారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధికి ఓటేయండి... కళాకారుల ప్రచారం...



**ఆత్మకూర్(ఎస్)నవంబర్27(మనం న్యూస్)ః** విజయభాను కళా సమితి ఆధ్వర్యంలోసోమవారం కందగట్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున కారు గుర్తుకు ఓటు వేయమని అవగాహన కల్పిస్తూ కళాకారులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్యగౌడ్ మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయండి రైతన్నను ఆదుకున్న కారు, ఆడపడుచు పేరిట పథకాలు కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి ఇతర ఎన్నో ఇస్తు గౌరవిస్తున్న కారు, మన పల్లెల్లో పిల్లల కోసం ఉచిత విద్య గురుకులాల ఏర్పాటు చేసిన , నీళ్లు కరెంట్ పుష్కలంగా అందించిన కారు, మాట ఇచ్చినవి మాట ఇవ్వనివి కూడా అమలుచేస్తున్న కారు గుర్తుకు ఓటు వేసి ఇక్కడ జగదీష్‌రెడ్డిపైన కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఘంటసాల వెంకటేశ్వర్లు, నక్క శ్రీను, కందుకూరి వీరసోమయ్య, ముద్దం కృష్ణారెడ్డి, ముద్దు మధుసుధాన్‌రెడ్డి, నేరెళ్ల వెంకన్న, బొల్లె వెంకటరాములు, సకినాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియామవళిని ప్రతి ఒక్కరు పాటించాలి



**జాజిరెడ్డిగూడెం, 27సెప్టెంబర్(మనం న్యూస్)ః** ఎన్నికల నియామవళిని ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్ఐ బి. అంజిరెడ్డి తెలిపారు. సోమవారం అర్వపల్లిలో కేంద్ర బలగాలు స్థానిక పోలీసులతో కలిసి వాహనాలను చెకింగ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తేది 28.11.2023 సాయంత్రం 5.00గంటల వరకు జిల్లాలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని ఆదిశగా అన్ని పార్టీలు ప్రచారం ముగించుకోవాలని అన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు

- శివాలయంలో జ్వాలతోరణ, ఏకరుద్రాభిషేకాలు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



**హుజూర్‌నగర్,నవంబర్27,మనంన్యూస్ః** పవిత్ర కార్తీకమాసంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆదివారం, సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళభక్తులు తెల్లవారి జామునే దేవాలయా నికి చేరుకొని ఆయల ప్రాంగణంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు. స్థానిక పార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారికి అభిషేకాలు, రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు ఘనంగా నిర్వహిం చారు. ఆలయంలో అశేష భక్తుల నడుమ జ్వాలతోరణం, కోటిదీపోత్సవ కార్యక్రమం, ఏకరుద్రాభిషేకాలు జరిగాయి. మన హైందవ సంస్కృతి, సాంప్రదాయాలు పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి అని, కార్తీకమా సం అంటేనే పూజా కార్యక్రమాలకు ప్రసిద్ధి అని, మన పూర్వీకులు చె ట్లను, పుట్టను, రాయిని, కొండను,నదిని, పశుపక్షా లను, సమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా భావించి పూజలు నిర్వహించడం ఆనవా ఐతీగా వస్తుందని వేధపండితులు కార్తీకపౌ ర్ణమి విశిష్టతను భక్తులకు వివరిం చారు. నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో కార్తీకపౌర్ణమి పండుగను నిర్వహిస్తున్నారని ఆ భగవంతుని అనుగ్రహ ంతో ప్రజలందరూ సుఖసంతో షాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**గరిడేపల్లి, పాలకీడు మండలాలలో.....** గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూ డెం, పాలకీడు మండల పరిధిలోని గుండు గుట్లపాలెం గ్రామంలో శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఆలయాలలో జ్వాల తోరణం కార్యక్రమం చేపట్టారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గోన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 27, మనం న్యూస్ :** ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి ఓటు వేసి బారి మేజార్టీతో గెలిపిం చాలని మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోమవా రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ గెలుపుతోనే మునుగోడు నియోజక వర్గం అభివృద్ది చెందుతుందని, మునుగోడు నియోజక వర్గ ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరం కానున్నాయని అయన ఓటర్లకు తెలుపుతు ఇంటింటి ప్రచారంలో పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్త ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి, మాజి ఎంపిపి వాంకుడోతు బుజ్జి నాయక్,బచ్చనగోని గాలయ్య, ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, మందుగుల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి,ఉప్పల కృష్ణ,బచ్చనగోని కిరణ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి



**పెన్‌పహాడ్ నవంబర్ 27 మనం న్యూస్ః** రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగాల , గాజుల మోల్కాపురం, తంగెళ్లగుడెం, దుపాడ్, మాచారం, సింగిరెడ్డి పాలెం, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దళితులకు 3 ఎకరాల భూమి, రైతు రుణమాఫి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పంట నష్టం, ఇంటికో ఉద్యోగం అంటు మాయ మాటాలు చెప్పి పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న గులాభి పార్టీని ప్రజలు బొందపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో సిసి రోడ్ల, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం చేశామని, సూర్యాపేటను నేడు దోమల పేటగా మార్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు అమలు చేసే ఆరు గ్యారేంటి పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే సూచా తప్పకుండా అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, ఆ పార్టీ అధికార ప్రతినిధి సంధ్యారాణి, బుజంగ రావు, పెద్దిరెడ్డి రాజా, కోటేశ్వరావు, జ్యోతి, పద్మ, పవన్, తదితరులు పాల్గోన్నారు.

## గాదరి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరికలు



**తుంగతుర్తి, నవంబర్27(మనం న్యూస్)ః** తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ల వెంకటరాములు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో గులాబి కండువా కప్పుకున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముఖ్య కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమ ంలో సర్పంచ్ నల్ల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గుండగాని కవితారా ములుగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండగాని దుర్గయ్య, గుండగాని శ్రీనివాస్, సూర్యాప్రకాష్, పోలెపాక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాచిమంచి గిరిబాబు మృతి

– గిరిబాబు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

– నివాళులర్పించి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్,నవంబర్27,మనంన్యూస్:** పట్టణంలోని 10వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డుమెంబర్ బాచిమంచి గిరిబాబు సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిబాబు మృతదేహంపై పార్టీ కండువ కప్పి నివాళులర్పించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గిరిబాబు మృతి బాధాకరమని ఆయన లేనిలోటు తీర్చలేనిదని కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. గిరిబాబు కుటుంబానికి అండగా ఉంటామని ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని వివిధ పార్టీల ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు గిరిబాబు మృతి పట్ల సంతాపం ప్రకటించి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, ఈడుపుగంటి సుబ్బారావు, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, గూడెపు శ్రీనివాస్, తన్నీరు మల్లిఖార్జున్‌రావు, దొంతగాని శ్రీనివాస్, గల్లా వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు పశ్య పద్మ, యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లిశ్వరి, పట్టణ ప్రముఖులు ఎన్ఎస్ఆర్, సుంకి సురేందర్‌రెడ్డి, డా. శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో 37 కుటుంబాలు చేరిక



**త్రిపురారం నవంబరు27మనం న్యూస్:** త్రిపురారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమంలో త్రిపురారం మండల లిఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డిలి సమక్షంలో ఈరోజు 37 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి లిఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డిలి కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు.. గండమళ్ళవెంకన్న ,కోదాటి శ్రీనివాస్ ,బైరం ఇద్దయ్య,బైరం యల్లయ్య,గండమళ్ళ శ్రీనివాస్, గోదమగుండ్ల శ్రీనివాస్,బాలగోని సైదులు,మజ్జూరి చంద్రయ్య,శ్రీరాముల మహేష్ ,శ్రీరాముల వీరయ్య ,గొలి మహిషయ్య ,గొదమగుండ్ల రాములు ,బైరం మహేష్, గండమ్మ దినేష్ ,బైరం శంకర్,ఆవుల గోపాల్ ,కొదాటి రజిత ,బైరం నాగమ్మ , బైరం నర్సమ్మ , మీసాల భాగ్య , మీసాల బుచ్చమ్మ ,బైరం రేణుక ,బాలగోని జంగమ్మ ,గండమళ్ళ రాజలక్ష్మి ,నాగమ్మ ,బైరం సుజానమ్మ , గోదమగుండ్ల రామచంద్రమ్మ , విజయ ,మజ్జూరి నీలవేణి ,కొదాటి రామంజమ్మ ,బైరం భార్గవి ,శ్రీరాముల వెంకటమ్మ ,ఆవుల సరిత ,గోలి జానమ్మ ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి (డ్రిప్) ఉప సర్పంచ్ పి.బి శ్రీను, మాజీ %ూాజూ% చైర్మన్ అనుముల నర్సిరెడ్డి,మాజీ ఎంపీటీసీ కూతటి సాంబయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.బి రవి,గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాంగిర్,అభిమల్ల వేంకటేశ్వర్లు(పండు) తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏండ్లలో జరగని అభివృద్ధి... 4ఏండ్లలో చేశా

– అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

– ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**పాలకీడు,నవంబర్27,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే మళ్ళీ తనను గెలిపిస్తాయని 20 ఏండ్ల పాలన కాలంలో జరగని నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకీడు మండలంలో సోమవారం గుడుగుంట్లపాలెం, ముసిఒడ్డు సింగారం, యల్లాపురం, పాలకీడు, సజ్జాపురం, బెట్టతండా, హనుమయ్య గూడెం, కోమటికుంటతండా, చెర్వుతండా, నాగిరెడ్డిగూడెం, బొత్తలపాలెం, అలింగాపురం, హనుమంతులగూడెం, మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.నియోజకవర్గంలో తండాల అభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి కృషి చేశానని, ప్రతి గ్రామానికి అంతర్గత రోడ్ల నిర్మాణం, సీసీరోడ్డులు, అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించానన్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కోదాడ నవంబర్ 27(మనం న్యూస్):**కోదాడ పట్టణ పరిధిలోని ఆరో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ వనపర్తి కృష్ణకుమారి రామయ్య తో పాటు సుమారు 30 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది.చేరిన వారు వనపర్తి పుల్లయ్య ఎర్రపు సంతోష్ వనపర్తి వెంకన్న వనపర్తి ఉపేందర్ వనపర్తి సైదులు తోపాటు పలువురు కుటుంబాలు చేరడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని సమచితస్థానం కల్పిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,ఎర్నేని వెంకటరత్నం బాబు,ప్రగతి నాగేశ్వరరావు,తుమ్మల గోపయ్య,తుమ్మల వెంకన్న,తుమ్మల బాబు,దాచేపల్లి నరేష్ నాయకులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో నోముల భవాని ప్రచారం



**నాగార్జునసాగర్ నవంబర్ 27 మనం న్యూస్:**అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడుపు సమీపిస్తుండటంతో నాగార్జునసాగర్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి జనంతో మమేకమై ప్రచార కార్యాచరణలో వేగాన్ని పెంచారు. ఈ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆదివారం ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి నోముల భవాని,వారి కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి, చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్ వీరందరూ కలిసి ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్దే ప్రధానాస్త్రాలుగా చేసుకుని తమదైన శైలిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ప్రధానంగా ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారం సాగిస్తూ ఉత్సహంతో అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమంలో ,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, చైర్ పర్సన్ ముఖ్య సలహాదారుడు కర్ణ శరత్ రెడ్డి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడలో ఊపందుకున్న బిఆర్ఎస్ ప్రచారం

– టిఆర్ఎస్‌లో చేరిన యువకులు వందలాది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ నవంబర్ 27(మనం న్యూస్):** కోదాడలో బీఆర్ఎస్ ప్రచారం అలుపెరగకుండా సాగుతున్నదని,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ తో పాటు శ్రేణులు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఊరూరా సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహిస్తుండగా, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మరోవైపు పోలింగ్ సమీపిస్తున్న కొద్ది బిఆర్ఎస్ లో కి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్యూ కడుతున్నారు. చెరికలతో కోదాడ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది..తాజాగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ చేసిన అభివృద్ధికి మద్దతు తెలుపుతూ,కాంగ్రెస్ నాయకులు, యువకులు భారీగా జాయిన్ అయ్యారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సాదరంగా ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి కూడా ముఖ్యమంత్రి కావాలని, ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ ఫలం అందుతుందని తెలిపారు. ఇతర పార్టీల అభ్యర్థులు అవగాహన రాహిత్యంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనబడుతలేదా అని ప్రశ్నించారు. మేము చేసిన పనులు కాంగ్రెస్ వచ్చిన తరువాత చేస్తామని చెప్పడం వారికే చెల్లిందన్నారు.వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు చాలన్న రేవంత్ రెడ్డిని, వారి అభ్యర్థులను తెలంగాణ నుంచి తరిమేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అభివృద్ధి చేసిన కారుగుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి.

## కోమటిరెడ్డికి ఓటు వేయాలని తిప్పర్తిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

– హాజరైన డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి



**నల్గొండ-నవంబర్ 27(మనం న్యూస్):** టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయం కోసం సోమవారం తిప్పర్తి మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీ 3,4 వార్డులలో గడపగడపకు ప్రచారం కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 30 వ తారీఖున పోలింగ్ జరగనున్న ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి వెంకటరెడ్డి గెలిపించవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే, మొదటి మంత్రివర్గ సమావేశంలో ఆమోదించి అమలు చేస్తారని వివరించారు. ప్రచారం సందర్భంగా నల్లగొండ డీసీసీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, తిప్పర్తి ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య మాట్లాడారు.గత రెండు పర్యాయాల కెసిఆర్ పాలన లో ప్రజలు విసిగి ఈ ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధమయ్యారని అన్నారు.పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు కనీస అవసరాలు అయిన రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవని.. లిచదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాల కల్పనలేదని, ఉద్యోగులు, కార్మికులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురయ్యారని అన్నారు. ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, వార్డు మెంబర్లు జాకటి భాస్కర్, వంగూర గిరి, బత్తుల సోమరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్, బాలు, లవిశెట్టి లక్ష్మణ్, గోపి, ప్రవీణ్, ప్రకాష్, ఎలేజర్, ఆనంద్ పాల్గొన్నారు.

# విభజన హామీలు నెరవేర్చలేని టిఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించండి

**హుజూర్‌నగర్, నవంబర్27,మనంన్యూస్:** పట్టణం లోని హనుమాన్ లింగయ్య భవన్లో ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతూ.... విభజన హామీలను నెరవేర్చలేని టిఆర్ఎస్, బిజెపిని ఓడించాలని హుజూర్నగర్ నియోజకవర్గంలో సిపిఐ కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని హుజూర్నగర్ నియోజకవర్గం ప్రజల్ని కోరారు టిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీటీంగా వ్యవహరిస్తుందని విమర్శించారు రెండు దఫాలుగా అధికారంలో కొనసాగిన ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని వారన్నారు, కాలేశ్వరం తప్ప ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును ఎస్ ఎల్ బి సి పాలమూరు ఎత్తిపోతల పథకం వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో ఎలాంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మాణం చేయలేదని వారు అన్నారు లక్ష 30 వేల కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు బీటలు బారిందని వారి విమర్శించారు. నూతనంగా రాష్ట్ర ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉండేదని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి కేసీఆర్ నెట్టేసాడని, సంవత్సరానికి 36 వేల కోట్ల రూపాయలు వడ్డీ ప్రతి సంవత్సరం చెల్లించాలని రాష్ట్రం లోఉన్న ప్రతి వ్యక్తిపై 96 వేల




రూపాయల అప్పు ఉందని వారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తున్నదని దానికి నిదర్శనం కొల్లాపూర్ లో పోటీ చేస్తున్న బర్లకే నిదర్శనం అని నీ వారన్నారు రెండు లక్షల పైచిలుకు ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని వాటిని భర్తీ చేయడంలో టిఆర్ఎస్ పార్టీ విఫలం చెందిందని వారు అన్నారు గ్రూప్ వన్ ప్రశ్న పత్రం లీకేజీలో ప్రధాన పాత్రధారులు ఎవరని వారు ప్రశ్నించారు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు యువకులు గంపడాశతో పోరాటాలు నిర్వహించారు, ఈ రాష్ట్రంలో రైతులు హత్యలే కాదు, విద్యార్థుల యువకుల ఆత్మహత్యలకు రాష్ట్రంలో కొనసాగుతూనే వారి విమర్శించారు. నిధులు నియామకాలు,సాగునీరు లక్ష్యాలు అమలు చేయడంలో టిఆర్ఎస్ పార్టీ వైఫల్యం చెందిందని విమర్శించారు రాష్ట్రంలో గతంలో ఎక్సైజ్ ఆదాయం 6000 కోట్లు ఉంటే ప్రస్తుతం దాదాపు 36వేల కోట్ల రూపాయలు దాటిందని రాష్ట్ర ప్రజలను దీని ద్వారా మనకు తెలిసింది తాగి ఊగమని చెప్తుంది అని తెలుస్తుంది రాష్ట్రంలో కేజీ టు పీజీ విద్య ఊసే లేదని వారన్నారు, మధ్యాహ్న భోజన పథకం అల్పాహార పథకం ప్రచార ఆర్భాటాలు తప్ప అమలులో శూన్యం అని వారికిమర్శించారు బంగారు తెలంగాణలో 83 వేల మంది రైతులు ఎలా చనిపోయారని వారు ప్రశ్నించారు, కౌలు రైతుల పట్ల కెసిఆర్ ఆశానంగా ఉన్నారని వివరించారు., కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కౌలు రైతులు మరియు అనేక సామాజిక వర్గాల అభివృద్ధి కోసం పథకాలను చేర్చటం ఆశించదగ్గ విషయమని వారు అన్నారు హుజూర్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సిపిఐ ఉమ్మడి అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవర మల్లేశ్వరి, ఉన్నారు పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఎల్లాల ఉమా, ఎల్లావుల సీత గూడెపు మంగయ్య తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్‌కే యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ సంస్థ మద్దతు



**నల్గొండ-నవంబర్ 27 (మనం న్యూస్)** ఈరోజు నల్గొండ పట్టణంలో సోమవారం విలేకరుల సమక్షంలో యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ సంస్థ యొక్క ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మరియు ఆ సంస్థ యొక్క స్వతంత్ర అభ్యర్థి మొహమ్మద్ నజీర్ బిఆర్ఎస్ కే వారి మద్దతు అని తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ గారు మైనారిటీ ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీ లకు ముగ్ధులై వారి కి మద్దతు ప్రకటించినట్టు మరియు బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్గొండ కలెక్టరేట్ వెనకాల టిఎమ్ఆర్ఎస్ కొరకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో విద్యార్థు లను దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు, 20 సంవత్సరాల నుండి వెంకట్‌రెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉండి ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు, మరియు తన వల్ల దళితలకు, బహుజనులకు, మైనారిటీ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు, దళితుల ఓట్లు అవసరం లేదు అని అన్నారు అని, బీసీ బిడ్డ అయిన చెరుకు సుధాకర్ గారినీ చంపుతానని బెదిరించారని, కాంగ్రెస్ పార్టీ కి ఆడబిడ్డ అయినటువంటి పాల్వాయి స్రవంతి కి అన్యాయం చేశారు అని, ఇదే నల్గొండ లో తనని నమ్ముకున్న బొడ్డు పల్లి శ్రీను కుటుంబానికి అన్యాయం జరిగింది అని తెలియజేశారు, స్థానికంగా ఉండే వాళ్ళని మాత్రమే ఎమ్మెల్యే గా గెలిపించాలని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు కాదు ముందు వెంకట్ రెడ్డి గెలిచిన తరువాత నల్గొండ లో వుండే గ్యారంటీ ఇవ్వమన్నారు, హైదరాబాద్ లో వుండే వ్యక్తులతో మాకు పని లేదు అని అన్నారు, రేపు వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే నని రేపు నల్గొండ లో భూపాల్ రెడ్డి గారిని గెలిపించుకోవాలని అన్నారు, ఉమ్మడి నల్గొండ జిల్లా లో ఎన్నో ప్రాజెక్ట్ లు ఉన్నాయని, రేపు బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తనే ప్రాజెక్ట్ లు పూర్తి అవుతాయి అని, కాబట్టి ప్రజలంత భూపాల్ రెడ్డి గారిని గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు, అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ అభివృద్ధి వైపే తమ అడుగు అని, బిఆర్ఎస్ పార్టీ కే తమ మద్దతు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జాఫర్ పటేల్ గారు, మరియు బిఆర్ఎస్ పార్టీ టౌన్ వైస్ ప్రసిడెంట్ జాఫర్, బిఆర్ఎస్ నాయకులు అజ్మత్ ఖాన్, జహంగీర్, ఎజాజ్, ఫైజ్ మరియు సంస్థ సభ్యులు సద్దామ్, జావిద్, జహంగీర్, మౌలానా, రియాజ్, యునుస్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### -మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి

**నాగార్జునసాగర్ నవంబర్ 27 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమిషనర్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30వ తేదీన జరుగు అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలాన్ కాలనీలో 6064 ఓట్లు,హిల్ కాలనీలో 6947ఓటర్లు ఉన్నారని నందికొండ మున్సిపాలి టీలో 12 వార్డుల గాను13,011 ఉన్నాయన్నారు. 14 బూతులు ఉన్నాయని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునేటటువంటి ఓటర్లకు వికలాంగులకు వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# మోసపూరిత నాయకులను నమ్మకండి

### -ధర్మం వైపు నిలబడదాం.
### -బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి.
### -మునుగోడు గడ్డ కాషాయపు అడ్డ.





**మునుగోడు నవంబర్ 27 (మనం న్యూస్):** మునుగోడు మండలంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి కి బిజెపి, జనసెనా,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనీ మహిళలు కోలాటాలతో యువకులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రాంతం బిడ్డగా ప్రజలకు సేవ చేయడానికి వస్తున్న నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదు అభివృద్ధికి అడ్డుపడుతున్న మోసపూరిత నాయకులను నమ్మకండి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను నిండా ముంచింది. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారానే తెలంగాణ అభివృద్ధి జరుగుతుంది. ప్రతి ఊరు లో కట్టిన గ్రామపంచాయతీ బిల్డింగులు, స్మశాన వాటికలు, కేంద్ర నిధుల ద్వారానే వృద్ధాప్య పింఛన్లు, కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వేదాంతం గోపినాథ్, ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, మండల నాయకులు సురీగి నరసింహ గౌడ్, మధగోనీ నరేందర్ గౌడ్, బొడిగా అశోక్, జనసేన నాయకులు వడ్డేపల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించుకోవాలి



**మనం మోత్కూర్ :** తుంగతుర్తి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ను గెలిపించుకోవాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు ఎం ఏ రహీం అన్నారు సోమవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసుకున్న తర్వాత మన హక్కుల సాధన కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఏ రకంగా అభివృద్ధి చేసుకోవాలో తెలిసిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అనుకోవడంలో సందేహం లేదన్నారు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందని అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు కాంగ్రెస్ నాయకులు పూటకో ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీనాయకులు ఆరు గ్యారెంటీలు అంటున్నారని ముందుగా వాళ్లకే గ్యారెంటీ లేదని ప్రజలు ఆలోచించాలని ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో మేము వీధి వీధి తిరుగుతూ ఇక్కడికి రావడం జరిగిందని అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని 24 గంటల కరెంటు తాగునీరు సాగునీరు సంక్షేమ పథకాలు దక్షత కలిగి ఉన్న నాయకుడు లక్షణాలు కలిగి ఉన్న నాయకులు కేసిఆర్ ఒక్కరేనని అన్నారు నేడు అభివృద్ధిలో ఎక్కడైనా అపశృతి జరిగినట్లయితే మన కొమ్మను మనమే నరుక్కునే పరిస్థితి ఉంటదని ప్రజలు చైతన్యం కలిగించేందుకే బోనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడికి రావడం జరిగిందని తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ని గెలిపించాలని మరోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ను గెలిపించుకోవాలని సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘరెడ్డి, భువనగిరి ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, రావుల రవీందర్ రెడ్డి, అడ్వకేట్ చింతల సాయిబాబా, దప్పు వీరస్వామి, ఆజాద్, జూకంటి రవీందర్, వంగరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలు నాయక్ సమక్షంలో చేరిన సుమన్ నాయక్

### -ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను చిత్తుగా ఓడించాలి
### - సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి



**చింతపల్లి నవంబర్ 27 (మనం న్యూస్):** చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ బోటిమిది తండాకు చెందిన ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన నేనావత్ సుమన్ నాయక్ బీఆర్ఎస్ నాయకుల నమ్మకద్రోహం పై విరక్తి చెంది మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సమాజంలో రాజకీయపరంగా రాణించాలనుకున్న బిఆర్ఎస్ నాయకులు సమన్వయంతో కాకుండా ఏకపక్షంగా వివరించడంపై ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఘనత సోనియా గాంధీకి దక్కిందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాలు నాయక్ కి ప్రజలందరూ సంపూర్ణంగా మద్దతు ప్రకటించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను చిత్తుగా ఓడించాలని సూచించారు.బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో వందమంది 100 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్ దొంతగోని శేఖర్ గౌడ్ , మాజీ సర్పంచ్ కొప్పులు జంగయ్య గౌడ్ జాటోత్ హరినాయక్ ఎంపిటిసి సునీత వసంత పోలేపల్లి గ్రామశాఖ శంకర్ నవీన్ నేనావత్ పాండు మోతిలాల్ గోపాల్ గోపి రాములు కుమార్ రవీందర్ బోటిమీదితండా గ్రామ శాఖ జవహర్లాల్ జాటోత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో ఇండో టిబెటన్ పోలీస్ కవాతు



**నాగార్జునసాగర్ నవంబర్ 27 మనం న్యూస్:** నాగార్జునసాగర్ లో మరో మూడు రోజులలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా కేంద్ర బలగాలైన ఇండో టిబెటియన్ బోర్డర్ ఫోర్స్ వారు నాగార్జున సాగర్, పైలాన్ కాలనీలో సోమవారం విజయపురి టౌన్ ఎస్ఐ సురభి సంపత్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయపురి టౌన్ ఎస్ఐ సురభి సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నాగార్జునసాగర్ లో మూడు రోజులలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, సంఘ విద్రోహ చర్యలు జరగకుండా ఎన్నికల ముందు సంఘ విద్రోహులకు ఒక హెచ్చరికలా బలమైన సందేశాన్ని ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ఇవ్వడం జరిగిందని,అదేవిధంగా
అందరికీ ఒక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర బలగాలైన ఇండో టిబెటియన్ బోర్డర్ ఫోర్స్ వారి తో సాగర్ లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ మార్చ్ లో మొత్తం 40 మంది కేంద్ర బలగాలు పాల్గొన్నారని అన్నారు. ఈ కవాతు యొక్క ముఖ్య ఉద్దేశం ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్స్ ప్రాబ్లం రాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ మార్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు



**హుజూర్ నగర్,నవంబర్27,మనంన్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం పవిత్రోత్సవ చివరి రోజున ఉదయం 6 గంటలకు ఆరాధన, సేవ కాలం, బాలగోగం, నిత్య హెూమము, మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, అర్చన, నివేదనలు, మంగళ శాసనం, పవిత్రముల వితరణ, ఆశీర్వచనము, పండిత సన్మానం, తదుపరి తీర్థ ప్రసాద గోష్టి జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, చైర్మన్ గండు సైదులు, ఆలయ అర్చకులు ముడంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు,స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసచార్యులు, యజ్ఞచార్యులు ముడుంబై పవన్ కుమారా ఆచార్యులు అధ్యాపక స్వాములు ముడుంబై మధుసూదనాచార్యులు, లక్ష్మీ నరసింహ చార్యులు,అనంత ఆచార్యులు, శ్రీరంగాచార్యులు, లక్ష్మీ నాదాచార్యులు, వినోద్ కుమారా చార్యులు, సింగరాచార్యులు, శ్రీవత్సవచార్యులు, ఆలయ సిబ్బంది, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, సిబ్బంది, భక్తులు భక్తురాండ్లు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## క్రైస్తవుల మద్దతు కాంగ్రెసు పార్టీకే

**హుజూర్ నగర్,నవంబర్27,మనంన్యూస్:** తెలంగాణ మరియు భారత దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి రావాలని కోరుకుంటున్నట్లు ఆ దిశగా క్రైస్తవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ఎఐసిసి మైనారిటీ డిపార్ట్మెంట్ నేషనల్ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు మాట్లాడారు. హుజూర్నగర్‌లో సోమవారం జరిగిన ప్రెస్ మీట్ లో హుజూర్నగర్ నియోజక వర్గంలో ఉన్న అన్ని క్రైస్తవ సంఘాలన్నీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి మైనారిటీ డిపార్ట్మెంట్ నేషనల్ కో అర్డినేటర్ గద్దపాటి విజయరాజు వారి వెంట హుజూర్ నగర్ నియోజకవర్గ క్రైస్తవ నాయకులు పాస్టర్ గుండు శ్యామ్యూల్, పాస్టర్లు మీసాల జ్యోతి బాబు, ఉబ్బలపల్లి ఇషాక్, చడపంగు,ఏసు పాదం,దుబాసు యోసేబు, మర్రి రాజు పాలోన్నరు.

# కెసిఆర్ జైల్లో పెట్టిండు.. మోదీ అండగా ఉండు..

**– బీసీలకు రాజ్యాధికారం వచ్చే టైం వచ్చింది**

**– బీసీలు ఆలోచించుకోవాలి:మందకృష్ణ మాదిగ**

**యాదగిరిగుట్ట, నవంబర్ 27 (మనం న్యూస్ )** ఎస్సీ వర్గీకరణ ఎందుకు ఆలస్యం అవుతుందని ప్రశ్నించినందుకు కెసిఆర్ జైల్లో పెట్టాడని, ఎస్సీ వర్గీకరణ చేయాలని పోతే ప్రధాని మోడీ తనకు అండగా ఉన్నాడని మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి లో బిజెపి ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నానని, పోరాటాన్ని పక్కన పెడితే నాకు ఎమ్మెల్యే ఎంపీ రాజ్యసభ సీట్లు ఏ పార్టీ అడిగినా ఇచ్చేదని ఆశపడలేదని ఒకవేళ నేను ఏ పార్టీ జెండా కప్పుకున్న నా ఒక్క కుటుంబమే బాగుపడుతుందని నా జాతికి మొత్తం ద్రోహం చేసిన వాడిని అవుతానని ఇంతవరకు ఏ ఒక్క పార్టీ కండువా కప్పుకోలేదని అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగానే ఆరోగ్యశ్రీ వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ వస్తుందని అన్నారు. రేషన్ షాపులో 6 కిలోల బియ్యం రావడానికి కారణం



ఎంఆర్పిఎస్ పోరాటపడుతమేనని అన్నారు. మాదిగల భవిష్యత్తు వర్గీకరణ పైనే ఆధారపడి ఉన్నదని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో వర్గీకరణకు అనుకూలమని చెప్పి రెండు రోజులలో ఢిల్లీకి వెళ్లి ప్రధాని కలిసి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చాడని హామీని తుంగలో తొక్కడంతో పోరాటం చేస్తే తనను కెసిఆర్ 30 రోజులు జైల్లో వేశాడని, తిరిగి వచ్చిన రెండు రోజులలో మల్లా తీసుకెళ్లి జైల్లో వేశారని ఒక మాదిగ బిడ్డలు జైల్లో వేస్తే మాదిగలను అందరినీ జైల్లో వేసినట్టేనని అది మాదిగలు ఆలోచించుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని కూడా అణిచివేస్తామని కేసీఆర్ అన్నాడని, ఎస్సీలు ఆలోచించి వెయ్యికో రెండు వేలకు తమ ఓట్లను అమ్ముకోవద్దని కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకు హామీ ఇచ్చాడని బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు.మాదిగ వర్గీకరణ కోసం ప్రధానమంత్రిని కలవడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించి హైదరాబాదులో జరిగిన మాదిగ మహా గర్జనకు హాజరైనారని మాదిగ రిజర్వేషన్ కోసం కమిటీని వేస్తానని ప్రకటించడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించడం జరిగిందని, అందుకే బిజెపి అభ్యర్థులను గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నానని మాదిగలు బీసీలు, ఎస్సీ ఎస్టీలు బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. 1956 నుండి ఇప్పటివరకు బీసీ ముఖ్యమంత్రి కాలేదని బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. బీసీ నాయకుడు అయిన బిజెపి నాయకుడు పడాల శ్రీనివాసులు గెలిపించాలని అన్నారు. బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పోరాడే వ్యక్తి నరేంద్ర మోడీ అని మోదీ నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఆలేరు అసెంబ్లీని గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో ఆలేరు అభివృద్ధికి నోచుకోలేదని ఒక్క అవకాశం ఇస్తే ఆలేరును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమ వీర్రాజు, కృష్ణ ప్రసాద్, రచ్చ శ్రీనివాస్, మంద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలి



**హుజూర్ నగర్,నవంబర్27,మనంన్యూస్:** ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా అదనపు ఎస్పీ , ఎన్నికల నోడల్ అధికారి మేక నాగేశ్వరరావు కేంద్ర బలగాలతో సోమవారం పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యలలో భాగంగా పట్టణం లోని ఇందిరా సెంటర్ నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు జిల్లా పోలీస్ సిబ్బంది, పారా మిలిటరీ సిబ్బంది పోలీసు కవాతుని నిర్వహించినట్లు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. పౌరులు ఎన్నికల లోబడి నడుచుకోవాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడిన గొడవలు సృష్టించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ ప్రకాష్, సిఐ రామలింగారెడ్డి, నియోజకవర్గ ఎస్ఐలు పాల్గొన్నారు.

## పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ యువజన విభాగం ప్రచారం...

**వలిగొండ, నవంబర్ 27 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం వలిగొండ మండల యూత్ అధ్యక్షుడు పల్సం రాజు ఆధ్వర్యంలో మోటార్ సైకిళ్లపై ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోటార్ సైకిళ్లపై యూత్ సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోసం నినాదాలు చేస్తూ ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, కొమురెల్లి ప్రదీప్ రెడ్డి, కుతాడి సురేష్, మన్యం ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పాలనలోనే అన్ని రంగాలలో అభివృద్ధి...

**–భువనగిరి ఖిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయం...**

**– ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు...**

**– టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి**



**భువనగిరి, నవంబర్ 27 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం పలు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఉదయం మార్నింగ్ వాకర్స్ ను కలిసి వాకింగ్ చేస్తూ కారు గుర్తుకు అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే భువనగిరి రైల్వే ప్లాట్ ఫాం ప్రయాణికులతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటును అభ్యర్థించారు. అనంతరం 12, 13, 29, 30, 31 వార్డుల లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకాలే బి ఆర్ ఎస్ పార్టీని మరోసారి గెలిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. ముచ్చటగా మూడవ సారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని, గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని మరోసారి ప్రజలను మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని ఇక ఎవరు కూడా ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తమ ప్రభుత్వం ఈసారి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అమలు చేస్తామని శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి లో ఎగిరేది గులాబీ జెండాయే అని, కరెంట్ కావాలంటే బిఆర్ఎస్ కి ఓటు వెయ్యాలని, కాంగ్రెస్ వస్తే కటిక చికట్లే మిగులుతాయని, అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, భువనగిరి మునిసిపల్ చైర్మన్ ఎనబో యిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు, స్థానిక వార్డ్ కౌన్సిలర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మర్రిగూడ, (నవంబర్ 27),మనం న్యూస్ :**మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన ఆకుల పూలమ్మ సోమవారం రోజు అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న చిట్యాల యాదగిరి రెడ్డి శివన్నగూడ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారి కుమారుడు ఆకుల యాదయ్య కు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సిరిప్రగడ ఆనంద్‌రావు, కె. వెంకటేష్, కాలం శేఖర్ రెడ్డి, కొంపల్లి వెంకటయ్య,మునగాల వెంకట్‌రెడ్డి ఐతరాజు శ్రీను,ఐతరాజు లింగస్వామి, ఐతరాజు గిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుండి డోర్ టు డోర్ క్యాంపెయన్ తప్పఏటువంటి ప్రచారం చేయరాదు

**-నవంబర్ 30న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**-పోలింగ్ 48 గంటల ముందే ఎన్నికల నియామవాలి పాటించాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్, ఎ స్ పి అపూర్వ రావు**



**నల్గొండ నవంబర్ 27( మనం ప్రతినిధి):** ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలను సందర్భంగా పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు,పోలింగ్ రోజున ప్రతి ఒక్క ఓటర్ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా ఎస్.పి..అపూర్వ రావుతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్‌లో డోర్ టు డోర్ తప్ప ఎటువంటి ప్రచారం చేయరాదని తెలిపారు.నేడు సాయంత్రం 5 గంటల నుండి 144 సెక్షన్ అమలులో వుంటుందని, 5 గురు కంటే ఎక్కువ మంది గుమి కూడడం కానీ, ప్రచారం కానీ చేయరాదని తెలిపారు నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభలు, సమావేశాలు, మైక్ ప్రచారం నిర్వహించ వద్దని తెలిపారు. జిల్లాలో 14,64,080 ఓటర్లు ఉన్నారని,పురుష ఓటర్లు 726169 మంది,737789 మంది మహిళా ఓటర్ లు,122మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని తెలిపారు.543 మంది సర్వీస్ ఓటర్ లు ఉన్నారని,18-19 వయస్సు మధ్య 60840 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.80ం సీనియర్ సిటిజన్ లు 17424 మంది,%జూఎున% ఓటర్స్ 32007 మంది,ఓవర్ సీస్ ఓటర్ లు 76 మంది ,పోలింగ్ కేంద్రం కు సరాసరి 828 మంది ఓటర్ లు ఉన్నారని తెలిపారు. జిల్లా లో 1766 పోలింగ్ కేంద్రాలు,2 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.1271ం1 లొకేషన్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**-ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు**

ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 5 చొప్పున మహిళా పోలింగ్ సిబ్బంది నిర్వహించే పోలింగ్ కేంద్రాలు ఆరు నియోజకవర్గాల్లో మొత్తం 30 పోలింగ్ కేంద్రాలు,ప్రతి నియోజకవర్గంలో 5 చొప్పున ఆరు నియోజకవర్గాల్లో మొత్తం 30 మోడల్ పోలింగ్ కేంద్రాలు,ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున pwd పోలింగ్ సిబ్బంది నిర్వహించే ఆరు నియోజకవర్గాల్లో 6 పోలింగ్ కేంద్రాలు,ప్రతి నియోజకవర్గం లో ఒకటి చొప్పున అరు నియోజకవర్గాల్లో 6 యువత నిర్వహించే యూత్ పోలింగ్ కేంద్రాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 556 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు,దేవరకొండ నియోజకవర్గం లో 13 షాడో పోలింగ్ కేంద్రాలు,మును గొడ్ నియోజకవర్గం లో 9 మొత్తం 22 షాడో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ,మెడికల్ కిట్,వాలంటీర్స్,ట్రాన్స్ఫోర్ట్,క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేయనున్న ట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 50 కోట్ల 32 లక్షల విలువ గల నగదు,మద్యం,డ్రగ్స్,విలువైన ఆభరణాలు, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా నగదు,ఇతర వస్తువులు స్వాదీనం చేసుకున్న 261 కేసులకు సంబంధించి 261 కేసులను పరిశీలించి 34 కోట్ల 39 లక్షల 63 వేల నగదు రిలీజ్ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో,రిటర్నింగ్ అధికారి కార్యాలయం లలో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేసి పిర్యాదులు స్వీకరించి పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి వెబ్ క్యా స్టింగ్,వాహనాల ను జి.పి.ఎస్ ద్వారా పర్యవేక్షణ,కమ్యునికేషన్ పి. ఓ,లు,సెక్టార్ అధికారుల మధ్య పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 3079 మంది పోలీస్ సిబ్బంది,3 ప్లాటూన్‌ల TSSP,19 ప్లాటూన్ ల సి ఏ.పి.ఎఫ్ సిబ్బంది విధుల్లో ఉన్నట్లు తెలిపారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 180 రూట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 1211 మంది 80 సం.లు దాటిన వారు,1001 మంది pwd ఓటర్‌లు హెూం ఓటింగ్ ద్వారా ఇంటి వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది 8211 మంది, ఇతర జిల్లాలకు చెందిన వారు736 మంది, మొత్తం 8947 మంది ఫారం 12 సమర్పించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినిగోగించుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో డి.అర్.సి.సెంటర్ ల నుండి ఈ .వి.యం.ల డిస్ట్రిబ్యూషన్,పోలింగ్ అనంతరం రిసెప్షన్ నుండి తిప్పర్థి మండలం అనిశెట్టి ధుప్పల పల్లి గోదాంకు పోల్డ్ ఈ వి.యం.లు పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూం లకు తరలింపు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఓటువేయడానికి ఫోటో ఓటర్ గుర్తింపు కార్డు(ఎపిక్ కార్డ్) లేదా ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉండాలి. జిల్లాలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ లు98.03 శాతం మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ గుర్తింపు కార్డు గా పరిగణించడం జరుగదని,నవంబర్ 30 న తెలంగాణ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫోటో ఓటర్ గుర్తింపు కార్డ్(ఎపిక్ కార్డ్) కలిగి ఉండాలని,లేదా ప్రత్యామ్నుయంగా కింద తెలిపిన 12 రకాలలో ఎదైనా గుర్తింపు కార్డ్ లు కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు.

ప్రత్యామ్నాయ ఫొటో ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డ్ ఉపాధి హామీ జాబ్ కార్డు బ్యాంకు/తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్ కేంద్ర కార్మికశాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డ్ రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్, ఇండియా (ఆర్జీఐ).. నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్పీఆర్) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు భారతీయ పాస్ పోర్ట్ ఫొటో గల పెన్షన్ పత్రాలు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు/పీఎసూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు ఎంపీలు/ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజెబిలిటీ గుర్తింపు కార్డు (యూడీఐడీ)ఎస్.పి.ఆపూర్వ రావు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగుండా పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నవంబర్ 30న పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు శాంతి యుత వాతవారణంలో నిర్వహించడానికి పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది. పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్ (QRT), స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీస్ సిబ్బంది అందరూ తేది: 28-11-2023 నాడు మధ్యాహ్నం 2 గంటల నుండి తరలించడం ( డిప్లయ్) చేయడం జరుగుతుంది. ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞాప్తి చేయనైనది. తేది : 28-11-2023 (మంగళవారం) సాయంత్రం 5 గంటల నుండి తేది: 04-12-2023 ( సోమవారం ) ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులతో ఉండడం నిషేదం గలదు.కాబట్టి పోలీంగుకు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దు. వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడదు. లాడ్జలు, గెస్ట్ హౌస్‌లు, హెూటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీల వారు తేది: 28-11-2023 సాయంత్రం 5 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని, లాడ్జీలలో బస చేయడానికి ఎవ్వరయిన హస్పటల్ గురించి మరి ఏ ఇతర వ్యక్తిగత కారణాలతో వచ్చినట్లయితే వారు పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత అనుమతించాలి. వారు వచ్చిన సమయం, వెళ్లిన సమయం పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలి, లాడ్జికి రాజకీయ పార్టీల వ్యక్తులు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తులు బస చేయడానికి వస్తే వారిని అనుమతించవద్దు, వారి గురించి సంబంధిత పోలీసులకు తెలియజేయాలి. మద్యం దుకాణం యాజమానులు టోకెన్ విధానంలో పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలకు/వ్యక్తులకు మద్యం అమ్మితే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తేది: 30-11-2023 నాడు ఓట్లు వేసే రోజు ఓటర్లను ప్రభావితం చేయడానికి రాజకీయ పార్టీ బ్యానర్లు లేదా లోగోలతో షామియానా, పండల్,ఖన్నాత్ మొదలైన నిర్మాణాలను ఏర్పాటు చేయకూడదు. ప్రజల యొక్క ఓట్లు పొందడానికై ఎవరైనా లేదా ఏ రాజకీయ పార్టీలు అయినా ఎలాంటి మైకులు/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఉపయోగించి ప్రచారం చేయడం మరియు సమూహముగా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగును. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థాం ఉదాహరణకు టపాకాయలు లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లరాదు. పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదు. అలాగే పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయి.ఓటర్లను ఎవ్వరు కూడా ప్రలోభపెట్టకూడదు, బయభ్రాంతులకు గురిచేయవద్దు. ప్రామిస్ (ఒట్టు) చేయించరాదు. ఎవ్వరయిన పై విధంగా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడును. ఓటింగ్ నేపద్యంలో తేది: 28-11-2023 సాయంత్రం 5గంటల నుండి తేది:30-11-2023 వరకు, మరియు తేది:3-12-2023 కౌంటింగ్ రోజు కూడా వైన్స్ షాపులు, కల్లు దుకాణాలు మూసి వేయాలి. ఏ రాజకీయ పార్టీ వారు/ఏ వ్యక్తులు కూడా ఓటర్లను ఓటింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించరాదు, ట్రాన్స్ పోర్ట్ చేయరాదు. తేది: 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేది: 04-12-2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరు.కావున ఎన్నికలప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఎవ్వరయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలి...

**భువనగిరి, నవంబర్ 27 (మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి నియోజకవర్గం భువన గిరి పట్టణ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా భువన గిరి పట్టణ 6 ,7 వార్డులలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి దూసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలి అంటే భువనగిరి కోట పైన బీఆర్ఎస్ పార్టీ పైళ్ళ శేఖర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి జెండా ఎగరవేయా లని, శేఖర్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, స్థానిక 6వ వార్డ్ కౌన్సిలర్ తుమ్మల అనురాధ పాండు, 7వ వార్డ్ కౌన్సిలర్ దిద్దిగాడి భగత్,



కుకాధుగు కృష్ణ, మెడబోయిన రాజు, యాట కుమార్, ఎలిమినేటి మహేందర్ రెడ్డి, గొర్ల నాని, గొర్ల అఖిల్, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వళ్ళపు విజయ్, నాగారం నరేష్, గుమ్ముల మధు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నకిరేకల్, నవంబర్ 27,(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంపై తప్పుడు నిరాధార అసత్య ఆరోపణలు చేస్తూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిపై, పార్టీ నాయకులు చెరుకు సుధాకర్ మరియు దూదిమెట్ల బాలరాజు పై చర్య తీసుకోవాలని కోరుతూ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు అందజేసి,అనంతరం పన్నాలగూడెం క్యాంప్ కార్యాల యం నందు విలేకరుల సమావేశం నిర్వహించిన లీగల్ సెల్ నాయకులు, సీనియర్ న్యాయవాది పూజర్ల శంభయ్య, ఎన్నికల ఏజెంట్ మరియు సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్, న్యాయవాది సైదులు యాదవ్, సినియర్ నాయకులు మహేందర్ రెడ్డి.

## బత్తుల వెంకట్రావమ్మ అంత్యక్రియలు పూర్తి..!



**మిర్యాలగూడ నవంబర్ 27 (మనం న్యూస్):** మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి మాతృమూర్తి బత్తుల వెంకట్రావమ్మ ఈనెల 26వ తేదీ రాత్రి మృతి చెందారు. కాగా సోమవారంహిందూ సంప్రదాయం ప్రకారం ఆమె అంత్యక్రియలను పూర్తి చేశారు. అంతకు ముందు ఆమె పార్థివ దేహాన్ని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు సందర్శించి నివాళు లర్పించారు. వారి ఫ్యామిలీకి ధైర్యం చెప్పారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**-శైవ క్షేత్రాలకు పోటెత్తిన శివ భక్తులు...**





**భువనగిరి, నవంబర్ 27 (మనం న్యూస్):** భువనగిరి శ్రీ పచ్చల కట్ట చండీ సోమేశ్వర సహిత భువనేశ్వరి మాత ఆలయంలో కార్తీకమాసం రెండవ సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సతీమణి కుంభం కిరణ్ జ్యోతి ప్రత్యేక పూజ, అన్న పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆలయ ప్రధాన పూజారులు కప్పగంతుల నాగరాజు శర్మ గారు, కప్పగంతుల ప్రవీణ్ శర్మ గారు, పుట్టపాక భీష్మ గారుఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణరావు, ఆలయ మాజీ కమిటీ చైర్మన్ దేవరకొండ నరసింహ చారి, గంగరాజు మల్లేష్ , గంగరాజు సతీష్ రంగనాయకమ్మ, గంగరాజు జగదీష్ కుటుంబ సభ్యులు కొల్లూరు రాజు, దర్గాయి దేవేందర్, వడిచర్ల కృష్ణ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం

**- ఒక్క అవకాశం ఇవ్వండి... ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తా: బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట,నవంబర్ 27 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి యాదగిరిగుట్టలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తానని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని గుండ్లపల్లి శ్రీరాంనగర్, పాత గుండ్లపల్లి, ప్రశాంత్ నగర్, గాంధీ నగర్, పాత గుట్ట, గణేష్ నగర్, యాదగిరి పల్లి, ఎస్సీ కాలనీలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి కొండపైన అభివృద్ధి చేశారని కొండ కింద వ్యాపారస్తులు స్థానికులు ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, పాత గుట్ట చౌరస్తా నుండి ఫ్లైఓవర్ చేయడంతో వ్యాపార సంస్థలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, యాదగిరిగుట్ట లోని పాత బస్టాండ్ తీసే వేయడం వల్ల ఇక్కడి వ్యాపార సంస్థలు స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు. వీటన్నింటికీ పరిష్కారం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ప్రజలకు వివరించారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక తీవ్ర నైరాశ్యంలో ఉన్నారని ఒకసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వీటన్నింటికీ పరిష్కారం





దొరుకుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు కరపత్రాల ద్వారా చూపిస్తూ వివరించడం జరిగిందని, ఈ మూడు రోజులు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడి వలె పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షం సిపిఐ ఈ ఎన్నికల్లో విజయం ఖాయమని అన్నారు. బీర్ల ఐలయ్యకు ప్రజలు అడుగడుగునా మంగళ హారతు లతో నీరాజనాలు పలికారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజలను బీర్ల ఐలయ్య వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేంధర్ గౌడ్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, సిపిఐ నాయకులు పేరబోయిన పెంటయ్య, పేర బోయిన మహేందర్, బండి జంగమ్మ, కలకుంట్ల శేఖర్ గౌడ్,దూశెట్టి హరిశంకర్ గౌడ్, పచ్చిమట్ల నరేష్ గౌడ్, సుద గాని సంతోష్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్, బొజ్జ సాంబేష్, గుండు నరసింహ గౌడ్, గుడ్ల నరేష్, గుండ్లపల్లి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడను అభివృద్ధి చేసిన భాస్కరరావునే గెలిపించాలి..!

**-ప్రగతిని చేసిన వారిని విస్మరిస్తే ప్రజలకు నష్టం..!**

**-సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ,**

**-అభివృద్ధి పథకాల అమలు..!**

**-రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్**

**మిర్యాలగూడ నవంబర్ 27 (మనం న్యూస్):** ఐదు దశాబ్దాల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను నెరవేర్చే లక్ష్యంతో పార్టీని ఏర్పాటు చేసి, సుదీర్ఘ ఉద్యమాన్ని నడిపించి స్వరాష్ట్రంలో అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ పాలనలో సుమారు రూ. 3 వేల కోట్లతో మిర్యాలగూడను అన్ని విధాల అభివృ ద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు ను గెలిపించాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ కోరారు. సోమవారం స్థానిక



వైదేహి టౌన్ షిప్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిం దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు వర్తించాయ న్నారు. నాటి ఉద్యమ నేత నేటి సీఎం కేసీఆర్ సకలజను లను రోడ్ల మీదకు తెచ్చి కొట్లాడితేనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రమిచ్చిందన్నారు. గడచిన పదేళ్లలో అన్ని నియోజకవర్గాల్లో గణనీయనీమైన అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధి కొనసాగింపుకు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిరంతరం ప్రజల పక్షాన నిలిచే బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావుకు కాంగ్రెస్ అభ్యర్థి ఏ విషయంలోనూ పోటీ కాదన్నారు. నిస్వార్థ సేవకుడు భాస్కరరావును మరోసారి గెలిపించుకోవాలని కోరారు. అనంతరం ఇదే మీడియా సమావేశంలో భాస్కరరావు మాట్లాడారు. నియోజకవర్గంలో సుమారు 1.50 లక్ష మందికి రైతుబంధు, ఇతర సంక్షేమ పథకాలను వర్తింప చేసినట్లు తెలిపారు. లారీ అసోసియేషన్ కార్మికులను కలిసి వారి సమస్యల పై చర్చించినట్లు చెప్పారు. తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పట్టణంలోని రామచంద్ర గూడెం, భాగ్యనగర్ కాలనీలో పర్యటించారు. కారు గుర్తుకు ఓటేసి భాస్క రరావును గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత అలుగు బెల్లి అమరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కర్ణా కర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సైదులు యాదవ్, కోటేష్ యాదవ్, చాంద్ పాషా ఉన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తికి కృషి చేస్తా

**-నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం మా లక్ష్యం..**

**-మునుగోడు భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి అచ్చన శ్రీనివాస్**

చండూరు– నవంబర్ 23( మనం న్యూస్ ) మునుగోడు నియజకవర్గంలో గత పది సంవత్సరాలు గా పెండింగులో వున్న చర్లగూడెం, లక్ష్మణపురం ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయటానికి కృషి చేస్తానని భారత చైతన్య యువజన పార్టీ,మునుగోడు అసంబ్లీ అభ్యర్థి అచ్చన శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగ సోమవారం చండూరు మండల కేంద్రంలో ఆయన రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ కాంగ్రెస్,బి ఆర్ ఎస్,బీజేపీ పార్టీలు డబ్బులతో ఓట్లను కొనాలని చూస్తున్న యాని,ఓటర్లు వారిచ్చే డబ్బులు తీసుకొని ఓటు మాత్రం చెరకు రైతు గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం అందిస్తానని అన్నారు.పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తోందని అంటూనే తనను గెలిపిస్తే ఉద్యోగాల భర్తీకి పోరాటం చేస్తానన్నారు.మా పార్టీకి ప్రజలలో మంచి ఆదరణ ఉన్నప్పటికీ అధికార పార్టీ భయానికి బయటకు రావడంలేదని అన్నారు.ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రం యాదవ్,రాష్ట్ర నాయకులు అంబర్పేట శ్రీను,అమరవీరుల ఆశయ సాధన సమితి సభ్యులు కోరే సాయిరాం, బీసీ సంఘం నాయకులు బొంగు లింగం, యాదవ సంఘం నాయకులు నల్లవెల్లి స్వామి, కళాబృందం సభ్యులు రేవెల్లి రాధమ్మ, ఆంజనేయులు, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హస్తం నిరుపేదల నేస్తం

## నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి



**నాగార్జునసాగర్ నవంబర్ 27 మనం న్యూస్.** నాగార్జునసాగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నేను మీ ఇంటి బిడ్డను, నాగార్జునసాగర్ నియోజకవర్గ గడ్డపై పుట్టిన బిడ్డను మీ కష్టాల్లో, సుఖాల్లో వచ్చే మీ ఆత్మీయ బంధువును, నేను మీ బిడ్డను నన్ను ఆశీర్వదించండి అని అన్నారు.ప్రతి గ్రామంలో పూలమాలతో, నృత్యాలతో, డప్పు చప్పుళ్లతో, కేరింతలతో, కుందూరు జైవీర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయాన్ని పండుగ చేస్తాం అని క్వింటకు 500/- చొప్పున బోనస్ అందిస్తామని, ఎకరాకు ఏడాదికి రైతుకు 15000/- , రైతు కూలీకి 12000/- రూపాయలు అందించి ఆదుకుంటామని అన్నారు. లక్ష కోట్లతో దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ కట్టినం అని గొప్పలు చెప్పుకున్న కెసిఆర్ నాణ్యత ప్రమాణాలు లోపించి మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారడం కల్వకుంట్ల వారి అవినీతికి ప్రతీక అని అన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి మన తలాపున ఉన్న నీళ్లను తరలించడానికి కట్టిన ప్రాజెక్ట్ కూడా నాణ్యతతో కట్టకుండా లక్ష కోట్ల రూపాయలు దోచుకుపోయారని అన్నారు. మన బ్రతుకులు మారుతాయి అని, మన కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే మన రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుని మనల్ని మోసం చేసిందని అన్నారు. ఇకనైనా మోస పూరిత వాగ్ధానాలు చేసే నాయకుల్ని నమ్మవద్దని, ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ స్వరాష్ట్ర కలను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని అన్నారు.

**జానారెడ్డి హయాంలోనే అభివృద్ధి..**

సాగర్ నియోజకవర్గంలో ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మా నాన్న కుందూరు జానారెడ్డి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగింది. గిరిజన తండాలకు రోడ్లు, కరెంట్ సౌకర్యంతో పాటు 34 వేల ఇళ్లు, 2 లక్షల ఎకరాలకు సాగునీరు, 1048 కిలోమీటర్ల రహదారుల నిర్మాణంతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు మా వద్ద లెక్కలతో సహా ఉన్నాయి. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి..నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన జాబ్ క్యాలెండర్ అమలు చేయడానికి కట్టుబడి ఉంది. యువత చెడ్డదారిలో పోకుండా చదువుపై మనస్సును నిలిపి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగ అవకాశాలు విస్తృతం చేయనున్నాం. ప్రైవేట్ రంగాల్లోనూ ఉపాధి కల్పించడానికి నేను సొంతంగా కృషి చేస్తాను. యువత మేధస్సును పరిపూర్ణంగా వినియోగించుకుంటాం.

మన బ్రతుకులు మారుతాయి అని, మన కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే మన రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుని మనల్ని మోసం చేసిందని అన్నారు. ఇకనైనా మోస పూరిత వాగ్ధానాలు చేసే నాయకులను నమ్మొద్దని, ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ స్వరాష్ట్ర కలను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీలు ఇచ్చి ప్రతి ప్రచారాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ లను 100రోజులలో అమలు చేస్తుంది అని, ఇందిరమ్మ రాజ్యం పేద ప్రజల సంక్షేమం అని తెలియజేసారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదే 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తుంది.అమరుల తల్లిదండ్రులకు 25వేల రూపాయల పెన్షన్ ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. అమరుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 250 చ. గ. ఇంటి స్థలం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వంలో 18 ఏండ్లు పైబడిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్ అందిస్తుంది అని తెలియజేశారు.ఇళ్లులేని ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబానికి ఇంటి నిర్మాణానికి 6లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తుంది. ప్రతి గూడెం,తండా పంచాయితీలకు ఏటా 25లక్షలు కేటాయిస్తుందని తెలియజేశారు. నిరుద్యోగులకు ప్రతి నెల 4వేల భృతి అందిస్తుంది. విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తుంది.గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందిస్తుంది అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇద్దాం, అభివృద్ధి సాధించుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఉంటేనే తెలంగాణ భవిష్యత్తు బాగుంటుంది

**-మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించండి**

**-తుంగతుర్తి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్**

**-గులాబివయమైన మోత్కూర్ మున్సిపాలిటీ**







**మనం మోత్కూర్:**సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే కెసిఆర్ ఉంటేనే సాధ్యమవుతుందని, తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు సోమవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రోడ్ షోలో పాల్గొన్నారు గాదరి కిషోర్ కుమార్ కు మోత్కూర్ ప్రజలు మహిళలు మంగళ హారతులు ఇస్తూ కోలాటాలు ఆడుతూ బోనాలతో బతుకమ్మలతో డప్పు చప్పులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ 2014 తర్వాత ఎమ్మెల్యేగా నేను గెలిచి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే మోత్కూర్ అభివృద్ధి అయ్యిందని, మోత్కూర్ గుండాల కు వెళ్లే బిక్కేరు వాగుపై ఉన్న బ్రిడ్జి పాతది అవుతుందని తన దృష్టికి వచ్చిందని ఈ ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఆ నూతన బ్రిడ్జి పనులు ప్రారంభించుకుందాం అని అన్నారు. తుంగతుర్తిలో ఇటీవల వంద పడకల ఆసుపత్రి ప్రారంభానికి విచ్చేసిన హరీష్ రావు ఎన్నికల్లో గెలిచిన వెంటనే మోత్కూర్ కు ముప్పై పడకల ఆస్పత్రి ని ఏర్పాటు చేసుకుందామని ప్రకటించారని ఆస్పత్రి సాంక్షన్ చేపించే బాధ్యత నాది అని అన్నారు మోత్కూర్ మున్సిపాలిటీ చేసుకున్నామని, ప్రతి ఒక్క గల్లీలో సిసి రోడ్లు వేయించుకున్నామని కొత్త బిల్డింగులు సాంక్షన్ చేయించుకున్నామని అన్నారు లో మోత్కూర్ లో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయం చుట్టూ సిసి రోడ్డు వేయించుకున్నామని ఇక అభివృద్ధి చేసుక ుందామని తిరుమలగిరికి వచ్చిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీకి 10 కోట్లు ప్రకటించారని అవి ఇంకా ఖర్చు పెట్టలేదని ఎన్నికల్లో గెలిచిన వెంటనే మున్సిపాలిటీలో ఎక్కడెక్కడ పనులు జరగలేదు అక్కడ పనులు ప్రారంభించుకుందాం అని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించుకున్నామని రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించుకున్నామని అన్నారు తుంగతుర్తి లో ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను మరోసారి గెలిపిస్తే మిగిలిన 15 వేల కుటుంబాలకు 1500 వందల కోట్లు ప్రకటిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారని దయచేసి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని దళిత కుటుంబాలకు దళిత బంధు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కులాలతో మతాలతో సంబంధం లేకుండా పెళ్లి చేసుకున్న పేదింటి ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష 116 రూపాయలు ఇస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు గోదావరి జలాలతో పునాదిగాని కాలువ ద్వారా బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి మోత్కూర్ అడ్డగూడకు గోదావరి జలాలు ఇస్తానని ముఖ్యమంత్రి తిరుమలగిరిలో ప్రకటించారని అన్నారు నవంబర్ 30న గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని మూడవసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకోబు రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి బీఆర్ఎస్ జిల్లా నాయకులు జి లక్ష్మీనరసింహారెడ్డి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి అధికారమిస్తే బీసీ వ్యక్తి సీఎం..!

## మోదీ తరహా అభివృద్ధి సాధిస్తాం..!



**మిర్యాలగూడ నవంబర్ 27 (మనం న్యూస్):**రాష్ట్రంలో బీజేపీ కి అధికారమిస్తే బీసీ వ్యక్తి ని సీఎం చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కిషన్ రావ్ కరద్ జీ అన్నారు. మిర్యాలగూడ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సాధినేని శ్రీనివాస్ రావు గెలుపు కోరుతూ సోమవారం హనుమాన్ పేట ఫ్లై ఓవర్ నుంచి రాజీవ్ చౌక్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారం లోకి రావడం ద్వారానే దేశంలో, రాష్ట్రంలో మోదీ తరహాలో డెవలప్ చేస్తామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పార్టీలని వాటికీ అధికారం ఇస్తే కులాలకు ప్రాతినిధ్యం ఇస్తూ అవినీతి పాలన సాగిస్తారన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ప్రజలు బీజేపీ పార్టీ కి ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వర్గాలు సంక్షేమం ఎస్సి రిజర్వేషన్ల సాధన బీజేపీ తో నే సాధ్యమన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. బీజేపీ కి ఎమ్మార్పిఎస్ జనసేన నాయకులు మద్దతు తెలిపి పార్టీ గెలుపుకు నాయకులు కార్యకర్తలు సమయత్తం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రతన్ సింగ్ నాయక్, బంటు సైదులు, పురుషోత్తం రెడ్డి, రమేష్, వెంకట్ రెడ్డి, సత్యప్రసాద్, సీతారాం రెడ్డి పాల్గొన్నారు.